రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## పార్టీ బలోపేతం ప్రతి ఒక్కరి బాధ్యత

**పరిగి, జనవరి 6, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం , పరిగి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, పార్టీ ఇన్‌చార్జి నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ... ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా స్థాయి పార్టీ పదవులకు అర్హులైన వారు నేటి వరకు దరఖాస్తులు సమర్పించుకోవాల్సిందిగా సూచించారు. గత సర్పంచ్ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 70 శాతం విజయాలు సాధించారని, అదే ఉత్సాహంతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా పరిగి మునిసిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

## 17 నుంచి సిఎం కప్ అటల పోటీలు ప్రారంభం

**వికారాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** సిఎం కప్ 2025-26లో భాగంగా జిల్లాలో గ్రామ, మండల, అసెంబ్లీ, జిల్లాస్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి సత్తార్ తెలిపారు. గ్రామపంచాయతీ స్థాయిలో జనవరి 17 నుండి 22 వరకు అథ్లెటిక్స్, కబడ్డీ , కోకో, వాలీబాల్, యోగ 28 నుండి 31 జనవరి వరకు మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్బాల్, కబడ్డీ కోకో, వాలీబాల్ యోగ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 3 నుండి 7 ఫిబ్రవరి వరకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, చెస్ సైక్లింగ్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 10 నుండి 14 వరకు ఆర్చరీ, అథ్లెటిక్స్, అత్యపత్య, బ్యాట్మెంటన్, బేస్ బాల్, బాస్కెట్బాల్, బాక్సింగ్, చెస్, సైక్లింగ్, ఫుట్ బాల్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్ బాల్, హాకీ, జూడో, కబడ్డీ, కరాటే, కోకో, కిక్ బాక్సింగ్, నెట్ బాల్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టైక్వాండో, వాలీబాల్, రెజ్లింగ్‌లతో పాటు యోగ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల యువతి, యువకులు ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు.




సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

## సిద్ధంగా ఉండండి

### మున్సిపల్ ఎన్నికలపై కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్థ వంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితా ను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితా ను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని తెలిపారు. జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తప్పక పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.

ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ హుస్సేన్, బలరాం నాయక్, వెంకటయ్య, యాదగిరి, వివిధ పార్టీల రాజకీయ

## ఈసారీ బ్యాలెట్ ఫైటే

### ఓటర్లకు దగ్గరగా పోలింగ్ బూత్‌లు

### మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ దిశానిర్దేశం

### బోగస్ ఓట్లను ఏరిపారేద్దాం

### ఓటర్ల జాబితా సవరణపై శ్రద్ధ వహించండి




ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి, పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 6, ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికలలో మాదిరిగానే మున్సిపాల్టీలకు కూడా బ్యాలెట్ పత్రాల ద్వారానే ఎన్నికలు ఉంటాయని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి వెల్లడించారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జిల్లాలోని మున్సిపాల్టీల పరిధిలోని ఓటర్ల జాబితా సవరణపై శ్రద్ధ వహించాలని, ఈ ప్రక్రియలో పార్టీల సభ్యులు తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జిల్లాలోని అన్ని పొలిటికల్ పార్టీల సభ్యులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో 12 మున్సిపాల్టీలలో తొమ్మిది మున్సిపాల్టీలు జిహెచ్‌ఎంసిలో విలీనం కాగా మిగిలిన మూడు మున్సిపాల్టీలకు (మూడుచింతలపల్లి, అలియాబాద్, ఎల్లంపేట్) ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో బోగస్ ఓట్లు, డెత్ కేసులను, డబుల్ ఓట్లను తొలగించాలన్నారు. వార్డుల వారీగ ఆర్గనైజేషన్‌లో బూత్‌లు మారిన వారిని సవరించాలని కలెక్టర్ సూచించారు. వార్డులకు సంబంధించిన కాలనీలలో ప్రజలకు అనుకూలంగ ఉండేలా దగ్గరగా బూత్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ బూత్‌లను ఎక్కువగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అవసరమైన మార్పులు, చేర్పులకు సంబంధిత ఫారంలలో నమోదు చేసుకోవాలన్నారు.

బూత్ లెవల్ ఏజెన్సీల వారి ద్వార బోగస్ ఓట్లను తొలగించాలన్నారు. నిజమైన మార్పులు ఏమైనా ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ల నమోదు నిరంతరాయ ప్రక్రియ అని కొత్తగా నమోదు చేసుకునే వారు ఫారం 6లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం అన్ని పార్టీల సభ్యులు తెలిపిన సమస్యలపై కలెక్టర్ మనుచౌదరి సానుకూలంగ స్పందించారు. ఈ సమావేశంలో జిల్లా డిఆర్‌ఓ హరిప్రియ, డిఆర్‌డిఓ సాంబశివరావు, హెచ్ సెక్షన్ సూపరిండెంట్ మతిన్, పలు రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు, పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మార్పులుంటే ముందే చెప్పండి

### ఓటర్ల జాబితాలో అభ్యంతరాలపై అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పిలుపు

**రంగారెడ్డి అర్బన్, జనవరి 6,ప్రభాతవార్త:** జిల్లాలోని మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట జనవరి 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మున్సిపల్ స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితా తయారీలో బి.ఎల్.ఓ.లు, బి.ఎల్.ఎలు సమన్వయంతో పనిచేసి జాబితాను తయారు చేయాలని, వివాహాలు చేసుకొని వెళ్ళిన వారి పేర్లు, ఇండ్లు మరిన వారి పేర్లు, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని, ఓటర్ జాబితాలో తప్పులు దొర్లకుండా క్షుణ్ణంగా పరిశీలించి ఫైనల్‌గా ఓటర్ జాబితాను తయారు చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్‌ను కోరగా అందుకు అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ ఓటర్ జాబితా తయారీలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఫైనల్ జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, పిడి మెప్మా వెంకట సత్యనారాయణ, బిఆర్‌ఎస్ నుండి మదుపు వేణుగోపాల్, నిట్టూ జగదీశ్వర్, బి.శ్రవణ్, సి.హెచ్.దేవదాస్, బిజెపి నుండి ఎన్.మల్లారెడ్డి, మల్లేశ్ యాదవ్, వై.నారాయణ యాదవ్, లక్ష్మీపతి గౌడ్, టిడిపి నుండి జెలమోని రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రక్షాళన చేస్తా

### కాలం చెల్లిన స్తంభాలు, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై డిఈ శ్యాంసుందర్ రెడ్డి హామీ



అధికారులకు సమస్యను వివరిస్తున్న స్థానికులు

**షాద్‌నగర్, జనవరి 6, ప్రభాతవార్త :** కాలం చెల్లిన కరెంటు వైర్లు.. ఒకే స్తంభానికి అల్లుకుపోయిన విద్యుత్ తీగలు.. ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్లు కాలనీలను కదిలిస్తే ఇలాంటి సమస్యలు ఎన్నో.. అలాంటి సమస్యలను పరిశీలించి తగిన చర్యలు చేసుకునే దిశగా ప్రజా బాట పేరిట విద్యుత్ శాఖ అడుగు ముందుకు వేసింది. విద్యుత్ శాఖ డిఈ శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఈ వినోద్ కుమార్ తో కలిసి పట్టణంలోని 16వ వార్డులో క్రిస్టియన్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ మంగళవారం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఒకే స్తంభానికి అత్యధిక కనెక్షన్లు ఉండడం వల్ల తరచూ ఎదురవుతున్న విద్యుత్ సమస్యల గురించి వారికి తెలియజేశారు. అదేవిధంగా కాలం చెల్లిన కరెంటు తీగలు, కాలం చెల్లిన స్తంభాలు, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను వారికి చూపించారు. వాటన్నింటినీ పరిశీలించిన డీఈ శ్యాంసుందర్ రెడ్డి తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వార్డులోని క్రిస్టియన్ కాలనీ తోపాటు ఇతర కాలనీలలో ఉన్న సమస్యలన్నింటినీ అధికారులు పరిశీలించారు. త్వరలో ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపడతామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. భాగ్యనగర్ కాలనీలో జరిగిన విద్యుత్ శాఖ అధికారుల పర్యటనలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు చందు తదితరులు విద్యు శాఖ అధికారులకు పలు సమస్యలు వివరించి సమస్యలకు పరిష్కారాన్ని కనుగొన్నారు.



పట్టణంలో పర్యటిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

## 10న జిల్లా సర్పంచుల సంఘం సదస్సు

### పార్టీలకు అతీతంగా కదలిరండి

### రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి

2

## ఎన్నికలలో గెలుపే లక్ష్యం కావాలి: వజ్రేశ్ యాదవ్

**మేడ్చల్, జనవరి 6. ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ పిలుపు నిచ్చారు. ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని శుక్రవారం ఎల్లంపేటలోని సోని ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు విగ్నేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, పేదల సంక్షేమం కోసం పని చేస్తూ, ప్రజా సమస్యలను నిరంతరం పరిష్కరిస్తున్నదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పుడి నుండే సమాయత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు హరివర్థన్‌రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు రాహుల్ యాదవ్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్

## కార్మికుల వేతనాల్లో కిరికిరి

**పెద్దేముల్, జనవరి 6, ప్రభాతవార్త:** ఒకరికి అందవలసిన గౌరవ వేతనం అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరొకరికి అందుతోంది. ఏళ్ళ తరబడి మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో అధికారులు వెట్టిచాకిరి చేయిస్తున్నారు. న్యాయబద్ధంగా ఒకరికి అందవలసిన గౌరవ వేతనాన్ని ఓ ప్రధానోపాధ్యాయులు మరొకరికి దారి మళ్ళించినట్లు సమాచారం. ఈ సంఘటన

### మధ్యాహ్న భోజన పథకం నిధులు దారిమళ్లింపు

### కుక్ కమ్ హెల్పర్‌కు ఐదేళ్లుగా అందని వేతనం

### రూ.లక్షకు పైగా ఎగనామం

### హెచ్ఎం నిర్వాకంపై బాధిత ఉద్యోగి గగ్గోలు

### నాకు అవగాహన లేదు : ఎంఈవో



వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం ప్రాథమికోన్నత పాఠశాలలో వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన వివరాలు.. జనగాం ప్రాథమికోన్నత పాఠశాలలో సుమారు 77 మంది విద్యార్థులున్నారు. వీరికి మధ్యాహ్న భోజన నిర్వహకులుగా మల్లమ్మ, దేవమ్మ పనిచేస్తున్నారు. ప్రభుత్వం నుంచి కేవలం ఒకరికి మాత్రమే గౌరవ వేతనం అందుతోంది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన నాటినుంచి మల్లమ్మ, దేవమ్మ మధ్యాహ్న భోజన నిర్వహకులుగా పనిచేస్తున్నారు. తొలినాళ్లలో కొంతకాలం పాటు ఇద్దరికీ వేతనం అందింది. ఈ క్రమంలో సిసిహెచ్ (కుక్ కమ్ హెల్పర్)గా పనిచేస్తున్న దేవమ్మ కి నెలకు రూ.1500 చొప్పున ప్రారంభమైన వేతనం క్రమమంగా రూ.3వేలుకు చేరింది. అయితే దాదాపు ఐదేళ్లుగా తనకు ఒక్క పైసా కూడా జీతం ఇవ్వడంలేదని ఆమె విలేకరుల వద్ద వాపోయింది. దాదాపు లక్ష రూపాయలకుపైగా బకాయిలు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తనకు రావాల్సిన వేతనాన్ని ప్రధానోపాధ్యాయులు స్కావేంజర్‌కు అందజేస్తున్నట్లు తెలిపింది. అయితే స్కావేంజర్‌కు ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా వేతనం మంజూరు అవుతున్నప్పటికీ నిధుల మళ్లింపులో ఆంతర్యమేమిటని దేవమ్మ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తనకు రావలసిన గౌరవ వేతనం తనకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఇవో నర్సింగ్‌రావుకు వివరణ కోరగా, తన వద్ద స్పష్టమైన సమాచారం లేదన్నారు. మరోమారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తీర్మానం చేసి తమకు హెచ్ఎం ద్వారా నివేదిక అందజేస్తే సిసిహెచ్‌కు గౌరవ వేతనం పునురుద్ధరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## మొబైల్ ఫోన్ కోసం కిరాతక హత్య

### మహిళను హతమార్చిన ఘటనలో నిందితునికి జీవిత ఖైదు, వెయ్యి రూపాయల జరిమానా

### మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కోర్టు న్యాయమూర్తి తీర్పు

**శామీర్‌పేట, జనవరి 6, ప్రభాతవార్త :** ఓ మహిళ హత్య కేసులో నిందితుడు మగాని రాములు (40)కు జీవిత ఖైదు, వెయ్యి రూపాయల జరిమానాను శిక్షను విధిస్తూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కోర్టు తీర్పును ఇచ్చినట్లు మేడ్చల్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మిగతా 2లో

## ఇంజనీర్‌నైనా సైన్స్ అంటే ఇష్టపడతా

### పోటీ ప్రపంచంలో పాఠ్యాంశాలతో సరిపోదు

### సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం పెంచుకుంటేనే ఛాన్స్

### వైజ్ఞానిక ప్రదర్శనలో కలెక్టర్ ప్రతీక్ జైన్

**పరిగి జనవరి 6 ప్రభాతవార్త :** నేటి పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యాంశాలను నేర్చుకుంటే సరిపోదని, సామాజిక పరిస్థితులపై శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ సవాళ్లను ఎదుర్కొనే సామర్థం ఉన్న వారికే ఉత్తమ అవకాశాలు లభిస్తాయని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం పరిగి నియోజకవర్గంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా ప్రదర్శన ( సైన్స్ ఫేర్) కార్యక్రమంలో కలెక్టర్ గౌరవ అతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవితంలో సైన్స్ అంటే చాలా ఇష్టమని, తాను ఇంజనీర్‌ను అయిన సైన్సు ఇష్టపడతానని , సమాజంలో ఉన్నత స్తానంలో ఎదగాలంటే మంచి చదువులు చదివి ఉపాధ్యాయులను, తల్లి తండ్రులను గౌరవించాలని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లోనూ ప్రతిభను చాటి జిల్లా ప్రతిష్టను పెంపొదించాలని సూచించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా సైన్స్ ఫేర్‌లను విరివిరిగా నిర్వహించాలని, ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు అందరు బాగా చదివి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

**ప్రతి మండలంలో ఒక మోడల్ స్కూల్ : ఎమ్మెల్యే**

శాసన సభ్యులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే సైన్సుపై ఆలోచన శక్తి పెంచే విధంగా విద్య బోధన ఉండాలని, విద్యార్థుల్లో ప్రేరణను కలిగిస్తూ, భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, వారి సేవలు సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా చూడాలన్నారు. ప్రతి మండలంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి, రోడ్ల పనులు పూర్తి చేస్తున్నామని, భవిష్యత్తులో ఉన్నత చదువులకు వెళ్ళే సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కష్ట పడి ఇష్టంగా చదివి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రదర్శనలో ఏడు అంశాలలో 56 ప్రదర్శనలను తిలకించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, అసిస్టెంట్ డైరెక్టర్ వసి ముక్తార్, పరిగి తహసీల్దారు వెంకటేశ్వరి, మార్కెట్ చైర్మెన్‌లు, మండల విద్యాధికారులు, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రదర్శనలను తిలకిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

## పెద్దల సభలో పచ్చి అబద్ధాలు

### ఎమ్మెల్సీగా ముందు నువ్వు ఏం చేశావో చెప్పు..?

### నవీన్ రెడ్డిపై కాంగ్రెస్ నేతల ధ్వజం

**షాద్‌నగర్, జనవరి 6, ప్రభాతవార్త :** మైకుంది కదా అని మాట్లాడితే సరిపోదు.. చేస్తున్న పనిని చూసి మాట్లాడాలి.. ఏదీ తెలియకుండా మాట్లాడితే అబాసుపాలవుతారు.. నవీన్ రెడ్డీ.. ఇకనైనా పద్ధతి మార్చుకో.. అంటూ ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్, కాంగ్రెస్ యువ నాయకుడు ఎర్రోళ్ల అశోక్ పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని హెచ్చరించారు. ఇటీవల ఎమ్మెల్సీ శాసనమండలిలో మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్ల రూపాయలకు పైగా నిధులతో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసినా ఇప్పటిదాకా పనులు ప్రారంభం కాలేదని ఆరోపించారు. ఈ క్రమంలో మంగళవారం కొందుర్గు మండల కేంద్రంలో యంగ్ ఇండియా పాఠశాల పనులు జరుగుతున్న చోటికి వెళ్లి అశోక్ ప్రత్యేక వీడియో చేసి మీడియాకు విడుదల చేశారు. ఆయన అక్కడ జరుగుతున్న యంగ్ ఇండియా స్కూల్ పనులను చూపిస్తూ ఎనిమిది నెలల క్రితమే ఈ పాఠశాల పనులు ప్రారంభమయ్యాయి అని అన్నారు. ఏది తెలుసుకోకుండా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి లాంటి బాధ్యతగల నాయకుడు పవిత్రమైన శాసనమండలిలో పచ్చి అబద్ధాలు మాట్లాడడం సరికాదన్నారు. గొప్పవాళ్ళను అబాండాలు వేసినంతమాత్రాన గొప్పవాళ్లు కాలేరని, నవీన్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచాక పాలమూరు జిల్లాకు ఎమ్మెల్సీగా ఇప్పటివరకు ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా పాఠశాల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఒకరి గురించి మాట్లాడేటప్పుడు ఇకనైనా తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఇంత పెద్ద ఎత్తున ఇక్కడ పనులు జరుగుతుంటే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కనిపించకపోవడం చూస్తుంటే ఆయన ఏదో కంటి చూపులో ఇబ్బంది పడుతున్నట్లు ఉందని చురక వేశారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం

**పెద్దేముల్, జనవరి 6, ప్రభాతవార్త:** ఈ నెల 7న బుధవారం (నేడు) జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటుకై నియోజకవర్గాల వారిగా సమావేశాలుఏర్పాటు చేయడం జరుగుతుందని డిసిసి అధ్యక్షులు జాదవ్ దారాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ పార్టీ పరిశీలకుల టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ వినోద్‌రెడ్డి, జనరల్ సెక్రెటరి రాంశెట్టి నరేందర్ అధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటుకై నియోజకవర్గాల వారిగాసమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు కోడంగల్ అసెంబ్లిలోని ముఖ్యమంత్రి నివాసం-కోడంగల్, మధ్యాహ్నం 1 గంటకు తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వికారాబాద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గం ఏర్పాటుకై చర్చించి, ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యేలు, అసెంబ్లి ఇంచార్జులు, సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు పార్టీ పదవలు ఆవావహులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు తాండూరులో ఎమ్మెల్యే పర్యటన

**పెద్దేముల్, జనవరి 6, ప్రభాతవార్త:** ఈ నెల 7న బుధవారం (నేడు) తాండూరులో ఉదయం 10.30 గంటలకు తాండూరు పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వరదేవస్థాన దుకాణముల సముదాయమును ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ప్రారంభిస్తారు. మద్యాహ్నం 1 గంటకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో, జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధుల, నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ, సోషల్ మీడియా, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పాల్గొనాలని అన్నారు.




## చంద్రశేఖర్, అభయ్‌పాటిల్‌ను కలిసిన సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి మంగళవారం బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి-తెలంగాణ ఇంచార్జ్ (సంస్థాగత వ్యవహారాలు) చంద్రశేఖర్‌జీ, తెలంగాణ బిజెపి ఇంచార్జ్ అభయ్‌పాటిల్‌ను కలిశారు. ఈసందర్భంగా రాబోయే పురపాలక సంఘాల ఎన్నికలు, రాష్ట్రంలో రాజకీయ అంశాలపై ఆయన వారితో చర్చించారు. మేడ్చల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, ఎన్నికలలో అనుసరించాల్సిన విషయాలపై మాట్లాడినట్లు తెలిపారు.

## డిప్యూటీ కమిషనర్‌కు బిఆర్ఎస్ నేతల సన్మానం



ఘట్‌కేసర్ డిసి వాణికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గడ్డిఅన్నారం ఎంఎంసి మాజీ డైరెక్టర్ కొండల్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అల్లూరి వాణిని ఎదులాబాద్ డివిజన్ బిఆర్ఎస్‌పార్టీ నాయకులు సన్మానించారు. డిసి కార్యాలయంలో మండల బిఆర్ఎస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. విలీన గ్రామాలైన అవుషాపూర్, అంకుశాపూర్, ఎదులాబాద్, మాదారం, మర్రిపల్లిగూడ, ఘణాపూర్‌లలో ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలని వారు డిసికి విజ్ఞప్తి చేశారు. సహకార సంఘం మాజీ చైర్మన్ దొంకెన బిక్షపతిగౌడ్, మాజీ సర్పంచ్ పెద్దొళ్ల రమేశ్, మాజీ ఎంపిటిసి మంకం రవి, మాజీ ఉపసర్పంచ్ ఎలసాని అయిలయ్యయాదవ్, ఆర్‌బిఎస్ మాజీ జిల్లా సభ్యులు చిలుగూరి మంకయ్య, మాజీ వార్డుసభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, చింతకింది వేణుగోపాల్, వీరేశం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని డిసికి వినతి

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ డిసిగా బాధ్యతలు చేపట్టిన అల్లూరి వాణిని ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిసికి వినతి పత్రం అందశారు. ఘట్‌కేసర్‌లో ఆర్ఓబిని పూర్తి చేయిం చేందుకు చర్యలు తీసుకొని, బస్సుల రాకపోకలకు వంతెనకు ఇరువైపులా రోడ్డు వెడల్పు చేయాలని ఆయన కోరారు. డివిజన్‌లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని, సర్కిల్ కార్యాలయం ప్రహరిగోడ భారీవర్షాలకు గతంలో కూలిపోయిందని పునర్నిర్మిం చడంతో పాటు వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేసి గార్డెనింగ్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ఎన్ఎఫ్‌సినగర్, బొక్కోనిగూడ, చందుపట్ల గూడలతో పాటు పలు కాలనీల్లో అవసరమైన పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి పరిశుభ్రతను మెరుగుపరచాలని, ఎన్ఎఫ్‌సీనగర్‌లలో డ్రైనేజీ సరిగా లేక మురికి రోడ్లపై పారుతుందని, డ్రైవస్థను నిర్మాణం చేయాలని ప్రభాకర్‌రెడ్డి డీసీకి విజ్ఞప్తి చేశారు.



డిసి వాణికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ వార్డు సభ్యులు ప్రభాకర్‌రెడ్డి

## పార్టీ బలోపేతం ప్రతి ఒక్కరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

ధీమా వ్యక్తం చేశారు. పార్టీ గెలుపు కోసం మున్సిపల్ నాయకులు, గ్రామాలలోని సర్పంచ్లు, కార్యకర్తలు నిరంతరాయంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్ మాట్లాడుతూ, ఏఐసీసీ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గం నుంచి అర్హులైన వారు డీసీసీ స్థాయి పార్టీ పదవులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారిని ముందుకు తీసుకువచ్చి, గత పార్టీ అనుభవం ఉన్నవారిని గుర్తించి బాధ్యతలు అప్పగిస్తామని ఆయన అన్నారు.పార్టీ ఇన్‌చార్జి శ్రీ నరేందర్ మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతాన్ని తన వ్యక్తిగత బాధ్యతగా భావించి పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ నాయకులు, సర్పంచ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 10న జిల్లా సర్పంచుల సంఘం సదస్సు

**చేవెళ్ల, జనవరి 6, ప్రభాతవార్త :** తెలంగాణ పంచాయతీ ఛాంబర్ ఆధ్వర్యంలో ఈ నెల 10న జరిగే జిల్లా సర్పంచుల సంఘం చైతన్య సదస్సు ను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆమోదంతో ఇటీవల సర్పంచులుగా ఎన్నికైన గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, కుల సంఘాల భవనాలు, విద్యాభివృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. రంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్రానికి అధిక నిధులు వెళ్తున్నాయని, జిల్లా సర్పంచులకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి సర్పంచ్లకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లక్ష్యాలు హామీలు నెరవేర్చేందుకు సర్పంచులందరూ పార్టీలకు అతీతంగా ఐకమత్యంగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి చట్టబద్ధంగా, న్యాయబద్ధగా రావాల్సిన నిధులు, విధులు, అధికారాల కోసం సంఘటితంగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో 1995లో సర్పంచుల సంఘం స్థాపించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తన అధ్యక్షతన తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఏర్పాటు చేశామన్నారు.సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి సర్పంచుల సదస్సు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని సర్పంచ్ లు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశం తర్వాత జిల్లా సర్పంచుల సంఘం ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, సర్పంచులు గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి, గోటూరి రామచంద్రాయ్య, గౌడ్ జుట్టు రామస్వామి, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఉత్సాహంగా క్రీడాపోటీలు ప్రారంభం

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ గురుకుల్ మైదానంలో క్రీడాపోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. స్వామివివేకానంద 164వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి ఈనెల 11 వరకు విద్యార్థులకు, యువతకు పలు పోటీలను నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా విచ్చేసిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు భారత మాత, స్వామివివేకానంద చిత్రపటాలకు పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, సహకార సంఘం మాజీ చైర్మన్ సింగిరెడ్డి, మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు విచ్చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులకు కరచాలనం చేసి టాస్ వేసి మ్యాచ్‌లు ఆరంభించారు.

స్వామివివేకానంద ఆదర్శాలను పిల్లలలో, యువతలో నింపడానికి క్రీడాపోటీలు, వ్యాసరచన, వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్ విప్పర్ల హనుమాన్ తెలిపారు. వారోత్సవాలలో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, క్యారమ్స్, బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు కమిటీ కో-కన్వీనర్లు బచ్చు నగేశ్‌కుమార్‌గుప్తా, సోమసాని రమేశ్‌లు పేర్కొన్నారు. బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి



గురుకుల్‌లో స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులు అర్పించి పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

మహిపాల్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి రేసు లక్ష్మారెడ్డి, పిఇటి శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లక శ్రీధర్, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు, కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, తోట వీరేశ్‌కుమార్, అల్లు కమలాకర్, నిర్వహకులు అంకం చందుయాదవ్, కొమ్మిరిశెట్టి ఉదయ్, పల్లె శివ, పొట్లచెరువు సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

### మండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్, డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఆహార సేవలు అందిస్తేనే వ్యాపారం మరింత అభివృద్ధి చెందుతుందని తెలంగాణ శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గురుబృందావన్ హోటల్‌ను ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఎన్ఎఫ్‌సీనగర్ మాజీ వార్డుసభ్యులు విబి.వెంకట్‌నారాయణ, బాబురావుల ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి మండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్, మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ రిబ్బన్ కత్తిరించి ఆహార విక్రయాన్ని మొదలుపెట్టారు. హోటల్ వ్యాపారంతో ఎంతోమందికి ఉపాధి కల్పించుకోవచ్చని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు.

ఈసందర్భంగా విచ్చేసిన నాయకులను నిర్వహకులు శాలువాలతో సన్మానించి మిఠాయి తినిపించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ ఎంపిపిలుబండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, పోతబత్తిని స్టీవెన్, మాజీ ఎంపిటిసిలు జంపాల రమేశ్, మేకల నర్సింగ్‌రావు, నర్రి శ్రీశైలం, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, కీసరగుట్ట డైరక్టర్ సగ్గు అనిత, గడ్డిఅన్నారం మార్కెట్ డైరక్టర్ చిల్కూరి మచ్చేంధర్‌రెడ్డి, కొమురవెల్లి డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, కడుపొల్ల మల్లేశ్, సహకార సంఘం మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయరక్త కందకట్ల పద్మారెడ్డి, బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గుండ్ల బాల్‌రాజ్, నాయకులు పల్లె మధుసూధన్‌గౌడ్, ఎదుగని శ్రీరాములు, చెల్లక శ్రీధర్, పొత్కని మల్లిఖార్జున్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# చలికాలం పశువుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సదానందం

**దుద్యాల్, జనవరి 6, ప్రభాతవార్త :** చలికాలం పశువుల పట్ల జాగ్రతలు పాటించాలని జిల్లా పశు సంవర్ధక శాక అధికారి డాక్టర్ సదానందం రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చలి తీవ్రత అధికంగా ఉన్నందువల్ల పశువుల ు రాత్రిళ్ళు ఆరు బయట ఉంచరాదు అన్నారు. చలి తీవ్రత కారణంగా గర్భకోశ వ్యాధులు, ఇతర సాధారణ వ్యాదులు సంక్రమించే అవకాశం ఉందని, రైతులు పశువుల ు జాగ్రతగా చూసుకోవాలని సూచించారు. అందుకు సంబందించిన నివారణ మందుల ు పాడి రైతులకు పంపిణీ చేశారు. పశువులు ఆనారోగ్యం చెందినప్పుడు నివారణ మందుల ు పశువైద్యుల సలహాలు, సూచనల మేరకు పశువులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్డీఏ



పశు వైద్య శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ సదానందం

రంగారెడ్డి ఈవో అరుణ శ్రీ డాక్టర్లు జయసుధ, ప్రమీల, గోపాల మిత్ర సూపర్వైజర్ కేశవులు, గోపాల మిత్రలు స్వయం ప్రకాశ్, అశోక్, వెంకటేశ్, గ్రామ సర్పంచ్ మొగులప్ప, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, పాడి రైతులు పాల్గొన్నారు.

# కార్యాలయాల మధ్య గోడ నిర్మాణం

**చెదిరిన దశాబ్దాల బంధం**

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రెవెన్యూ, మున్సిపల్ కార్యాలయాల మధ్య అధికారులు గోడ నిర్మాణ పనులు చేపట్టారు. రెండు కార్యాలయాల అధికారులు, సిబ్బంది, సందర్శకుల వాహనాల పార్కింగ్ సమస్య ఏర్పడటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మండల వ్యవస్థ ఏర్పడిన సమయంలో ప్రభుత్వం అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండాలనే ఉద్దేశ్యంతో ఒకే సముదాయంలో ఈశాన్య, వాయువ్యం వైపుల్లో రెండు గేట్లు ఏర్పాటు చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా ఘట్‌కేసర్ రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాలు ఒకే దగ్గర కొనసాగుతున్నాయి. పతాకావిష్కరణ, సమావేశాలు నిర్వహించినప్పుడు రెండు కార్యాలయాల సిబ్బంది కలిసి పాల్గొనేవారు. గ్రామాలను కలిపి మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంతో మండల పరిషత్ కార్యాలయం ఇక్కడి నుంచి ఎత్తివేయడం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీని జిహెచ్‌ఎంసిలో విలీనం చేయడంతో కార్యాలయాన్ని ఇక్కడికి తరలించి పరిపాలనా నిర్వహిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయం పురపాలక సంఘం కార్యాలయంగా ప్రస్తుతం జిహెచ్‌ఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయంగా ఏర్పాటు చేశారు. సిబ్బంది వాహనాలు, సందర్శకుల వాహనాలు లోపల అడ్డగోలుగా పార్కింగ్ చేస్తుండంతో గత కొంత కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెవెన్యూ, మున్సిపల్ సర్కిల్ కార్యాలయాల్లో పనిలేని వారు కూడా వచ్చి వాహనాలను లోపల నిలిపి వెళ్లిపోతున్నారు. దీంతో ఏ కార్యాలయం వాహనాలు వారి ఆవరణలోనే



రెవెన్యూ, మున్సిపల్ కార్యాలయాల మధ్య గోడ నిర్మిస్తున్న దృశ్యం

నిలుపుకోవాలని స్థల సమస్య రాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు.

రెండు ఆఫీసుల మధ్య గోడ నిర్మించారు. రెవెన్యూ కార్యాలయానికి ఒక గేటు ఉండగా మరొక చిన్న గేటును ఏర్పాటు చేయించారు. దీంతో మున్సిపల్ కార్యాలయంకు ఉన్న ఒక గేటు నుంచి రాకపోకలు సాగించాల్సిన పరిస్థితిలో తమ కార్లు బయట నిలిపి లోపలికి వస్తున్నారు. ఎన్నో దశాబ్దాల నుంచి ఒకే చోట కలిసి ఉన్న కార్యాలయాలకు జనవరి 5వ తేదీతో బంధం తెగిపోయినట్లయ్యింది. రెండు ఆఫీసుల అధికారులు, సిబ్బంది, సందర్శకులు వాహనాలు పార్కింగ్ చేయకుండా ఇతరులు లోపలికి రాకుండా ఎవరి స్థలంలో వారే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తాం



చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం సమక్షంలో బిజెపిలో చేరిన దేవునిఎర్రవల్లి గ్రామ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి రాందాస్

**చేవెళ్ల, జనవరి 6, ప్రభాతవార్త :** రానున్న చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో దేవునిఎర్రవల్లి వార్డులో బిజెపి జెండా ఎగురవేస్తామని దేవునిఎర్రవల్లి సీనియర్ బిజెపి నాయకుడు సామ విఠల్‌రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి, మెదక్ ఎంపి రఘునందన్‌రావు,చేవెళ్ల మాజీ ఏమ్మెల్యే రత్నంల సమక్ష్యంలో దేవునిఎర్రవల్లి సీనియర్ బిజెపి నాయకులు సామ విఠల్‌రెడ్డి, ఈశ్వర్, కరికె సత్యనారయణ,సామ మాణిక్యరెడ్డిల అద్యర్యంలో దేవునిఎర్రవల్లి గ్రామ వార్డు కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడు కావలి రాందాస్‌తో పాటు సుమారు 20 మంది బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా దేవునిఎర్రవల్లి సీనియర్ బిజెపి నాయకుడు సామ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారన్నారు. దేశంలో ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైన బిజెపి తీర్థం తీసుకుంటున్నారన్నారు.గ్రామ స్థాయిలో బిజెపి బలంగా ఉందన్నారు. రానున్న చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండాను ఎగువ వేయడం ఖాయమన్నారు. పార్టీకి పని చేసే నాయకులకు గుర్తింపు ఉంటుందన్నారు.బిజెపిని గ్రామ స్థాయిలో తీసుకువెళ్లేందుకు తమ వంత కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి కావలి రాందాస్, చాకలి శ్రీనివాస్, కొత్తగడి మధుసూదన్‌రెడ్డి, శేరి సుభాస్‌రెడ్డి, కంకంటి మల్లేష్, బస్తేపురం మల్లేష్, సామ కాంత్‌రెడ్డి, అంగరెల్లి కుమార్, హరిజన్ ఎల్లయ్య, కావలి మాణిక్యం తదతరులు బిజెపి కుండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ బిజెపి అద్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి, దేవునిఎర్రవల్లి మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, సినాయర్ నాయకులు సిరా శ్రీనివాస్, రామక్రిష్ణా, పత్తి సత్యనారాయణ, కరికే రవి తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ దివ్యాంగుల అధ్యక్షులుగా గంగారెడ్డి

గంగారెడ్డిని అభినందించిన కలెక్టర్ మనుచౌదరి

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జనవరి 6, ప్రభాతవార్త :** ఎన్‌పిఆర్‌డి ఇండియా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా దివ్యాంగుల నూతన అధ్యక్షులుగా మండల గంగారెడ్డి (తూంకుంట) ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. మంగళవారం ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు అధ్యక్షులు మండల గంగారెడ్డితో పాటు కమిటీ ప్రతినిధులు,పలువురు మర్యాద పూర్వకంగా వెళ్లి జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలిశారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మనుచౌదరి జిల్లా దివ్యాంగుల అధ్యక్షులుగా ఎన్నికైన మండల గంగారెడ్డిని సన్మానించి అభినందించారు. జిల్లా అధ్యక్షునితో పాటు జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ సామిలేటి ధనరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొండ చంద్రయ్యలతో పాటు సంఘం ప్రతినిధులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మనుచౌదరి స్పందిస్తూ జిల్లాలో దివ్యాంగుల సమస్యలను తన దృష్టికి తీసుకవస్తే తప్పకుండ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

..దీనికి ముందుగా శామీర్‌పేటలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి ఇండియా) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా దివ్యాంగుల జిల్లా స్థాయి సదస్సు జరిగింది. జిల్లా వ్యాప్తంగ పెద్ద ఎత్తున దివ్యాంగుల ప్రతినిధులు పాల్గొనటం జరిగిందన్నారు. త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిద్యం కల్పించాలని, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కొన్ని రోజుల క్రితమే చెప్పిన విధంగ దివ్యాంగుల ఫింఛను రూ.4వేల రూపాయల నుంచి రూ.6వేలకు పెంచాలని, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ సదస్సు తీర్మాణం చేసిందని వారు అన్నారు. సదస్సు అనంతరం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి ఇండియా) జిల్లా నూతన కమిటీని 28మందితో కార్యవర్గంను ఎన్నుకోవటం జరిగిందన్నారు. జిల్లా దివ్యాంగుల అధ్యక్షులుగా మండల గంగారెడ్డి(తూంకుంట) ఏకగ్రీవంగ ఎన్నిక కాగా, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా సామిలేటి ధనరాజ్, జిల్లాప్రధాన కార్యదర్శిగా కొండ చంద్రయ్యలను ఎన్నుకోవటం జరిగిందని ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లిఖార్జున్, జిల్లా ఇంచార్జి దామేర రాజేందర్‌లు పాల్గొని జిల్లా కమిటీకి ఎన్నికైన వారికి వారు నియామక పత్రాలను అందజేశారు.

## మొబైల్ ఫోన్ కోసం కిరాతక హత్య

(మొదటి పేజీ తరువాయి)

అదనపు జిల్లా సెషన్స్ జడ్జి న్యాయమూర్తి జి.భానుమతి తీర్పును ఇచ్చినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగి విచారణ తరువాత ఐదేళ్ల తరువాత ఈ తీర్పు వెలువడింది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు ఉప్పరిపల్లి సర్కిల్ పరిధిలో 2019మార్చి16వ తేదీన ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం చిన్న రాళ్ల మధ్య కుళ్లిపోయిన స్థితిలో పడి ఉన్న అనుమానస్పదంగ పడి ఉన్న మృతదేహాన్ని ఓ ట్రాక్టర్ డ్రైవర్ మొక్కలకు నీరు పదుతూ గుర్తించారు. అయితే ఓఆర్ఆర్ సర్కిల్ పరిధిలో హెచ్ఎండిఏ ఓఆర్ఆర్ ప్లాంటేషన్ మొక్కలకు ట్రాక్టర్ల ద్వారా నీరు వారానికి ఓ సారి పట్టటం జరుగుతుందన్నారు. అయితే ట్రాక్టర్ డ్రైవర్ యాదగిరి అనే అతను ఫోన్ ద్వారా ఓనర్ విష్ణువర్ధన్‌రెడ్డికి ఓ మహిళ మృతదేహం పడి ఉన్నట్లు ఫోన్ చేసి వివరించటంతో ఆయన ఈ విషయాన్ని శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేశారు. శామీర్‌పేట పోలీసులు సందర్శించి ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం అనుమానస్పద స్థితిలో పడిఉన్నట్లు గుర్తించారు. ఈ కేసు అనుమానస్పదంగ ఉన్నట్లు గుర్తించి పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహం వద్ద బండ రాయి, చెప్పులు, ఒసి క్వార్టర్ బాటల్, రెండు లీటర్ల వాటర్ బాటిల్స్,శరీరంపై జాకెట్ తెరిచి ఉండటం, మరిన్ని ఉండటం, నాడు ఫిర్యాదు ఆధారంగ శామీర్‌పేట సిఐ బి.నవీన్‌రెడ్డి అనుమానస్పదం కింద కేసు నమోదు చేశారు. ఆ విచారణలో నిందితుడు మృతురాలిని హత్య చేసి, ఆమె మొబైల్ ఫోన్‌ను దొంగిలించినట్లు విచారణలో స్వచ్ఛందంగ ఒప్పుకున్నట్లు తెలిపారు. ఆ తరువాత ఈ కేసును సిఐ బి.నవీన్‌రెడ్డి స్వీకరించారు. పోలీసుల దర్యాప్తులో భాగంగ నిందితుడు మగాని రాములు (40), వడ్డెర, డ్రైవర్, శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామం కాగ, అయితే స్వంత గ్రామం ఆరుట్ల, సంగారెడ్డి జిల్లా అని, అధికారికంగ అరెస్ట్ చేసి రిమాండ్‌కు నాడు తరలించటం జరిగింది. కేసు విచారణ పూర్తి జరిగిన తరువాత మంగళవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు సెషన్స్ న్యాయమూర్తి జి.భానుమతి నిందితుడు మగాని రాములుకు జీవితఖైదు, వెయ్యి రూపాయల జరిమానాను శిక్షను విధిస్తూ తీర్పును ఇచ్చారు. అయితే ఐదేళ్ల కిందట జరిగిన హత్య కేసులో నిందితునికి జీవితఖైదు, వెయ్యిరూపాయల జరిమానా శిక్షను విధిస్తూ తీర్పు వెలువడింది. శామీర్‌పేట పోలీసులను మేడ్చల్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి అభినందించారు.

## అక్రమ వెంచర్ ప్రహరీ గోడ ధ్వంసం!

**కొందుర్గు, జనవరి 6, ప్రభాతవార్త:** కొందుర్గు పంచాయతీ పరిధిలో అక్రమంగా నిర్మించిన వెంచర్ ప్రహరీ గోడను యంత్రాల సాయంతో ధ్వంసం చేసినట్లు పంచాయతి కార్యదర్శి సురేఖ తెలిపారు. . కొందుర్గు శివారులోని సర్వే నెంబరు 23, 24,26,247 ల లో గత కొన్ని నెలలుగా సంపద నెక్స్ జెన్ అనే పేరుతో అక్రమంగా వెంచర్ పనులను చేపట్టి ప్రహరీ గోడను నిర్మించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేయొద్దని పలుమార్లు చెప్పిన భూ యజమానులు వినకుండా వెంచర్ సంబంధించిన జెండాలు, బోర్డులను ఏర్పాటు చేశారని ఆమె తెలిపారు. సోమవారం నాడు డివిజనల్ పంచాయతీ అధికారి మల్లారెడ్డి, మండల పంచాయతీ అధికారి విజయ్ కుమార్ పాల్, గ్రామ సర్పంచ్ చౌదాపురం ప్రభాకర్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, పంచాయతీ సభ్యులతో వెంచర్ వద్దకు వెళ్లి పరిశీలించగా, ఆ వెంచర్ అక్రమమైందని గుర్తించి జెసిబి యంత్రాల సాయంతో ప్రహరీ గోడను కూల్చివేసినట్లు ఆమె వివరించారు. వెంచర్ యజమానులు అక్కడికి చేరుకొని తాము హెచ్ఎండిఏ కు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నామని కూల్చివేత పనులు ఆపాలని విన్నవించడంతో అందుకు స్పందించిన అధికారులు ప్రభుత్వ అనుమతి ఎల్.పి నెంబర్ వచ్చే వరకు ఎలాంటి పనులు చేయొద్దని హెచ్చరించారు. వెంటనే పంచాయతీ కార్యదర్శి వెంచర్ అభివృద్ధి పనులు చేయొద్దని నోటీసును వెంచర్ యజమానికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సభ్యులు కటికెం వెంకటేశం, కావాలి ప్రవీణ్, మద్ది శ్రీకాంత్, దుర్గని సీనయ్య, శీలం లింగం, కుమ్మరబండ సునీత, తంగళ్ళపల్లి నవీన్ తో పాటు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ స్మృతివనం అభివృద్ధికి రూ.6 కోట్లు మంజూరు

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** జయజయహే తెలంగాణ గీత రచయిత అందెశ్రీ స్మృతివనాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందెశ్రీ నవంబర్ 11న గుండెపోటుతో మృతిచెందిన సంగతి తెలిసిందే. ఇక్కడ స్మృతివనాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రెండున్నర ఎకరాల స్థలం కేటాయించింది. ఈమేరకు మంగళవారం ఆయా శాఖల అధికారుల బృందం అందెశ్రీ స్మృతివన స్థలాన్ని పరిశీలించింది. రాష్ట్ర భాషా సాంస్కృతిశాఖ సంచాలకులు ఏనుగు నర్సింహ్మా రెడ్డి, ప్రముఖ ఆర్కిటెక్ ఉషారెడ్డి, ఆర్అండ్‌బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్‌రెడ్డిలు అందెశ్రీ కుమారుడు దత్తసాయితో కలిసి సమాధి స్థలాన్ని సందర్శించి స్మృతివనం అభివృద్ధికి చేపట్టవలసిన పనులపై చర్చించారు. కేటాయించిన స్థలం చుట్టూ సరిహద్దులు ఏర్పాటు చేసి స్మృతివనం, ఓపెన్ ఆడిటోరియం, పార్కును అభివృద్ధి చేయాలని



నిర్ణయించారు. అందెశ్రీ స్మృతివనం కోసం కేటాయించిన రెండున్నర ఎకరాల స్థలంలో ప్రభుత్వ రూ.6 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టేందుకు అధికారుల ద్వారా స్మృతివనం నమునాలను రూపొందించేందుకు ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. ఘట్‌కేసర్ తహాశీల్దార్ భీమర్తి చంద్రశేఖర్, నాయబ్ తహాశీల్దార్ రాజజేందర్ ఆర్అండ్‌బి ఎస్ఈ రవిశంకర్, ఈఈ శ్రీనివాస్‌మూర్తి, ఏఇ దినేష్, గిర్దావర్ సాయిరాం, స్థానిక నాయకుడు కట్ట దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఇక నిరంతరాయంగా నీటి సరఫరా

### కొత్త ప్రణాళికను సిద్ధం చేస్తున్న జలమండలి

**హైదరాబాద్, జనవరి 6 ప్రభాతవార్త :** మహానగర ప్రజల దాహార్తిని తీర్చడం కోసం జలమండలి అధికారులు అత్భుతమైన ప్రణాళికను సిద్ధం చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాలకు అంతరాయం లేని నీటి సరఫరాను కొనసాగించడం కోసం జలమండలి భారీ కార్యచరణ సిద్ధం చేస్తోంది. కొన్ని కారణాల వల్ల నగర ప్రజలు తాగునీటికి తరచుగా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. నీటిని సరఫరా చేస్తే పైప్‌లైన్‌లు అప్పు డప్పుడు పగిలిపోవడం వల్ల మరమ్మతుల కోసం నీటి సరఫరాను నిలిపివేయాల్సి వస్తోంది. మరమ్మతులు పూర్తయ్యే వరకు నీటిసరఫాలో అంతరాయం పేరిట జలమండలి నగర ప్రజలను ఇబ్బందులకు గురిచేయా ల్సి వస్తోంది. ఇలాంటి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో అధికారులు ఎప్పటికప్పుడు మార్గాలను అన్వేసిస్తూనే ఉన్నారు. తాజాగా రింగ్ మెయిన్ పేరిట అత్భుతమైన పరిష్కారాన్ని అమలు జరిపేందుకు కృషి చేస్తున్నారు. దీంతో పాటు పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను అమలు జరిపేందుకు సిద్ధమయ్యాయరు. ఎలాంటి అంతరాయం లేని నీటి సరఫరాను నగర ప్రజలకు అందజేయాలనే లక్ష్యంతో జలమండలి చర్యలు చేపట్టింది. ఇందుకోసం మహానగరం చుట్టు దాదాపు 96 కిలోమీటర్ల పరిధిలో పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాట్లు జరుపుతున్నారు. దీంతో పాటు దాదాపు 150 కిలోమీటర్‌ల మేర సింగూరు, మంజీరా, ఉస్మాన్ సాగర్, కృష్ణా, గోదావరి, హిమాయత్ సాగర్‌లను అను సంధానం చేస్తూ రింగ్ మెయిన్‌ను ఏర్పాటు చేయనున్నారు.



## జైరాం తండా సర్పంచ్ బాలునాయక్ బిఆర్ఎస్‌లో చేరిక

**మాడ్గుల ,జనవరి 6, ప్రభాతవార్త :** మాడ్గుల మండలం జైరాం తండా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బాలునాయక్ గారిని తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నేత ఉప్పల వెంకటేష్ అన్నగారు శాలువాతో సన్మానించి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తోందని, ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ప్రజాప్రతినిధులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. జైరాం తండా అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, నాయకులు రాజవర్ధన్ రెడ్డి, నాగిళ్ళ సర్పంచ్ సంతోష్, రాజగౌడ్, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, రూపా దేవిలాల్ నాయక్, శంకర్ నాయక్ తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పాదయాత్ర శివ స్వాములను సన్మానిస్తున్న నేతలు

## శ్రీశైలానికి పాదయాత్రగా తరలిన శివ స్వాములు

**కుల్కచర్ల, జనవరి 6, ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతతోరే మానసిన ప్రశాంతత లభిస్తుందని శ్రీశ్రీ శివనంద గురుస్వామి అన్నారు. మంగళవారం దోమ మండలం గూడురు గ్రామ శివాలయంలో ప్రత్యేక పూజల నిర్వహించి అక్కడి నుండి శ్రీశ్రీ శివనంద గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీశైలం వరకు పాదయాత్రగా 100మంది స్వాములతో తరలి వెళ్లారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని భీంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయలు కుల్కచర్ల పాదయాత్ర స్వాములకు స్వాగతం పలికి వారికి సన్మానం చేశారు.

## రామన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**కార్మిక నేతకు నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు**

**నందిగామ, జనవరి 6, ప్రభాతవార్త:** కార్మిక నేత ర్నారెడ్డి అంత్యక్రియలు మంగళవారం కన్నీటి వీడ్కోల మధ్య నందిగామలో కొనసాగాయి. నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ రామన్న పాడే మోశారు. జనసంద్రాన్ని తలపించిన రీతిలో అంతిమ శవయాత్ర కొనసాగింది. గ్రామ శివారులో ఉన్న రామన్న వ్యవసాయ పొలంలో అంత్యక్రియలు జరిగాయి.



కార్మిక నేత రామ్ రెడ్డికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

కడసారి రామన్నకు నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, కాశీనాథ్ రెడ్డి, షాద్నగర్ ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, జండగూడెం గోవర్ధన్ సెట్, బాబా అలీ ఖాన్, పి రఘు, ఉప్పల వెంకటయ్య, సదానంద్ గౌడ్, ఏనుగు జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచులు వంగిపురం నీలమ్మ ,వి. రామన్న, తాండ్ర రామకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, జిల్లెల్ల జనార్దన్ రెడ్డి, విక్రమ్ శర్మ, ఉప్పల రమేష్, జె సుదర్శన్ గౌడ్, సర్పంచులు బుగ్గ సాలయ్య, చిందం పాండు, పసుల బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

## ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా గణేష్ నాయక్ ఎన్నిక

**కుల్కచర్ల, జనవరి6, ప్రభాతవార్త:** ఎబివిపి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మంగళవారం శంషాబాద్‌లో 44వ రాష్ట్ర మహాసభలో కుల్కచర్ల మండలం అల్లాపూర్‌కు చెందిన నేనవాత్ గణేష్ నాయక్ ఎన్నికయ్యాడు. గణేష్ నాయక్ అంతకు ముందు ఎబివిపి పల్లవి జూనియర్ కళాశాల అధ్యక్షుడిగా, రెండవసారి పరిగి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ..నాపై నమ్మకంతో ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించిన ఏబివిపి రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపి హామీ ఇచ్చారు.



గణేష్ నాయక్

## బిసి జనసేన షాద్‌నగర్ టౌన్ ప్రధాన కార్యదర్శిగా వడ్ల సుకన్యచారి

**షాద్‌నగర్, జనవరి 6, ప్రభాతవార్త :** బిసి జనసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాటన్ భాగ్యలక్ష్మి గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు కత్తి శేకరప్ప ఆదేశాల మేరకు 26 వ వార్డు అధ్యక్షురాలు వడ్ల సుకన్య చారి షాద్ నగర్ టౌన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది సమావేశానికి గౌరవ అధ్యక్షులు మేకల వెంకటేష్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు అరుణ గౌడ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి స్రవంతి రాజ్ షాద్ నగర్ టౌన్ ఉపాధ్యక్షులు రాములు గౌడ్, అలివేలు , శ్వేత, మంజునాథ్ హాజరైనారు.



వడ్ల సుకన్యకు నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

## చేవెళ్లలో బిజెపి సన్నాహక సమావేశంకు రండి

**-చేవెళ్ల మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి**

**చేవెళ్ల, జనవరి 6, ప్రభాతవార్త:** రానున్న చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంను ఈ నెల 7వ తేదిన చేవెళ్లలోని వీరయ్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నామని చేవెళ్ల మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికల్లో తీసుకోవాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు నిర్వహించే సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నంలు హజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## విగ్రహాల ఏర్పాటుకు కృషి



విష్ణువర్ధన్ రెడ్డిని సత్కరిస్తున్న రుద్రారం గ్రామస్తులు

**షాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** ఆలయంలో విగ్రహాల ఏర్పాటుకు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందజేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని పోతుల్ గ్రామంలో బీరప్ప గుడి నిర్మాణం సందర్భంగా గ్రామస్తుల కోరిక మేరకు రుద్రారం గ్రామం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి సహృదయ దాతృత్వంతో బీరప్ప విగ్రహం ధ్వజస్తంభం ఇతర విగ్రహాలను తన సొంత నిధులతో ఇప్పించుటకు అంగీకరించారు. ఈ సందర్భంగా పోతుగల్ గ్రామపంచాయతీ ప్రజలు, గ్రామ సర్పంచ్ పామేన నర్సింలు, కావలి శ్రీను, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, పామేనా భార్గవ్ రామ్, పీరంపల్లి యాదయ్య, దయానంద్, నీరెట్ల రాజులు సత్కరించి అభినందించారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**శంకర్‌పల్లి, జనవరి 6, ప్రభాతవార్త :** గుర్తుతెలియని వృధా దేహం లభ్యమైన ఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని జన్వాడ గ్రామ పరిధిలో గుర్తు తెలియని (35) వ్యక్తి మృతదేహం లభమైందన్నారు. దృతదేహం కుళ్ళిపోయి ఉండడంతో గుర్తుపట్టలేని స్థితిలో ఉందని మరణించిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని వివరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఆచూకీ గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేయాలని, మరిన్ని వివరాలకు : 8712663334, 8712663499 సంప్రదించాలని కోరారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శుంకుస్థాపన

**దుద్యాల్, జనవరి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆలేడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ, కొత్త గ్రామ పంచాయతీ ఏర్పాటు తర్వాత భవనం లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని అన్నారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయం తప్పకుండా ఉండాలని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ పంచాయతీ భవనం మంజూరు చేశారన్నారు. రూ.31 లక్షల కాడ ప్రత్యేక నిధులతో ఈ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ సురెందర్ రెడ్డి, నాయకులు అనంతయ్య, చెన్నప్ప, యాదగిరి, ఆశప్ప పాల్గొన్నారు.

## సోమన్‌గుర్తిలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

**పూడూరు, జనవరి 6, ప్రభాతవర్త :** పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తిలో గ్రామంలో మంగళవారం ఎల్లమ్మ బోనాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎన్కెపల్లి నర్సింహ్మా, నాయకులు భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, తదితరులు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడన్నలు తమకులదేవత ఎల్లమ్మ అమ్మవారికి కల్లు ఘటాన్ని భక్తి శ్రద్ధలతో సమర్పించారు. అనంతరం గ్రామంలో మహిళలు డప్పు చప్పుళ్ల మధ్య బోనాలను ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా శివసత్తుల, పోతురాజుల విన్యాసాలు భక్తులను ఆలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సంధ్యా భాస్కర్‌రెడ్డి, బుచ్చన్న యాదవ్, నాయకులు క్రిష్ణారెడ్డి ,దేవనోనిగూడెం వెంకటయ్య, తిర్మలాపూర్ ,రాకంచెర్ల, కేరవెల్లి ,సిరిగాయపల్లి, బసిరెడ్డిపల్లి, రంగాపూర్, తదితర గ్రామాల భక్తులు తదితరుల పాల్గొన్నారు.



పూడూరు మండలం సోమన్‌గుర్తిలో ఎల్లమ్మదేవాలయం వద్ద మ్రొక్కులు తీర్చుకుంటున్న నాయకులు భాస్కర్‌రెడ్డి,వెంకటేష్ తదితరులు

## ఘనంగా సంకష్టహర చతుర్థి వేడుకలు

**షాద్‌నగర్, జనవరి 6, ప్రభాతవార్త :** ధనుర్మాస సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన, అభిషేకం నిర్వహించారు. అనంతరం అగ్గనూరు బస్వం జగదేవి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అన్నదానం మొగిలిగిద్ద రాములు. ఈ కార్యక్రమంలో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల గారి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ మాధురి నందకిషోర్, వన్నాడ వెంకటేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఒగ్గు కిషోర్ జయలక్ష్మి దంపతులు, బిక్కు మల్ల శ్రీనివాస్, పినమోని గోపాల్, సుదీప్ జాదవ్ దంపతులు, ఆగిర్ కృష్ణయ్య దంపతులు, ఆర్ఐ ఓకేనా వెంకట్ రెడ్డి, గజవాడ నరసింహులు, శ్రీధర్, భరత్, మహావీర్, శేరి శ్రీనివాస్ రెడ్డి, పోకల శ్రీశైలం దంపతులు, విష్ణు సహస్ర పారాయణం భజన మండలి భక్తులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, కాకునూరి వెంకటేష్ గుప్తా, గోవింద్, పాల్గొన్నారు.



సంకష్టహర చతుర్థి పూజలు

## చోరీకి గురైన సెల్‌ఫోన్లు అందజేత

**సిఐ శ్రీనివాస్ రెడ్డి**

**కుల్కచర్ల, జనవరి 6, ప్రభాతవార్త:** మొబైల్ ఫోన్లు చోరికి గురైతే వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిరాదు చేయాలని సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ రమేష్ కుమార్ తెలిపారు. చోరికి గురైన సెల్‌ఫోన్లు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ..వివిధ కారణాలతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను 65శాతం రికవరి చేసి బాధితులకు అందజేసినట్లు తెలిపారు. మరికొంత మేరకు రికవరీ చేయాల్సి ఉందని, ఇప్పటికే విడతవారిగా చేదించి బాధితులకు అప్పగించమన్నరు. ఎవరి పోన్లు చోరికి గురైతే వెంటనేపోర్టల్ ద్వారా ఫిరాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్



బాధితులకు ఫోన్లు అందజేస్తున్న సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ రమేష్

## ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

**తహశీల్దార్ శ్రీనివాస్**

**కోట్‌పల్లి, జనవరి6, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు లిస్టులో ఎస్ఐఆర్ సర్వేను వేగవంతం చేయాలని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు బీఎల్ఓల సమావేశంలో అయన మాట్లాడారు. దీనిపై ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలో సర్వేపై నిర్లక్ష్యని చూపిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి అదేశాల మేరకు ఓటరు లిస్టు మ్యాపింగ్ చేసి ఇంటింటికి వెళ్ళి సర్వే చేయాలన్నారు. అదే విధంగా బిఎల్ఓలు ఇంటి వద్దకు వచ్చినప్పుడు పెళ్ళి అయి వేరే ఊరికి ఇచ్చిన అమ్మయిల ఓటరు ఐడికార్డు తెప్పించుకోని బిఎల్ఓలకు చూయించి ఎస్ఐఆర్ మ్యాపింగ్‌కు సహకరించాలన్నారు. ఓటరు జాబితా తయారీ ఎన్నికల వ్యవస్థకు కీలకమైన అంశామని అందులో ఎలాంటి పొరపాట్లకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి బూత్‌స్థాయిలో బాధ్యతాయుతంగా పని చేయాలని అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితా తప్పకుండా ఉండేలా చూడాలని వారు వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఎంపీడీఓ హేమంత్, డిప్యూటి తహశీల్దార్ యూనిస్, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదులు సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలి

**-రంగారెడ్డి జిల్లా మాజీ జడ్జీ అనిల్ కుమార్ పిలుపు**

**చేవెళ్ల, జనవరి 6, ప్రభాతవార్త:** సమ సమాజ నిర్మాణానికి యువ న్యాయవాదులు పాటుపడాలని రంగారెడ్డి జిల్లా మాజీ జడ్జీ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్ల కోర్టు ప్రాంగణంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్వర్యంలో దిసైన్స్, క్రాఫ్ట్ అండ్ ఆర్ట్ ఆఫ్ ట్రయల్ కోర్ట్ అడ్వకసీ పుస్తకంను రంగారెడ్డి జిల్లా మాజీ జడ్జీ అనిల్‌కుమార్ అవిష్కరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ జడ్జీ అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలుగు మాధ్యమం నుండి వచ్చిన యువ న్యాయవాదులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, న్యాయవాద వృత్తిలో రాణించాలంటే నైపుణ్యం, మెలుకువలు తెలుసుకోవాలన్నారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో వివిధ రకాల చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి న్యాయవాది కక్షిదారులకు సత్వరన్యాయం అందించేందుకు పాటు పడాలన్నారు. రానున్న బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వెసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియోషన్ ప్రధాన కార్యదర్శి మహేష్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్ క్రిష్ణాగౌడ్, సహయ కార్యదర్శి యాదగిరిగౌడ్, స్పోర్ట్స్ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, లైబ్రేరియన్ మల్లేష్‌యాదవ్, మెంబర్‌లు తలారి ప్రకాష్, రవీందర్, సినియర్ న్యాయవాదులు మదుసూదన్‌రెడ్డి, సంగప్ప, ఉపేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, నాగిరెడ్డి, జితెందర్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, చంద్రశేఖర్, విఠల్, గోపాల్, శశిశేఖర్, వెంకటేశం, సురేష్, రోజారెడ్డి ,రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడి ,అశోక్, శ్రీనివాస్ ,నారాయణ, జయరత్నం తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల కోర్టు ప్రాంగణంలో దిసైన్స్, క్రాఫ్ట్ అండ్ ఆర్ట్ ఆఫ్ ట్రయల్ కోర్ట్ అద్వకసీ పుస్తకంను అవిష్కరిస్తున్న రంగారెడ్డి జిల్లా మాజీ జడ్జీ అనిల్ కుమార్

## గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలి

**ఆర్మిజవాన్**

**దోమ, జనవరి 6, ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన గ్రామసర్పంచ్ కొత్తపేటఆనంద్ మోత్కూర్ గ్రామాన్ని అన్నివిధాలుగా అబివృద్ధి జరుపుటకు కృషి చేయాలని మోత్కూర్ గ్రామానికి చెందిన ఆర్మి జవాన్ గోదాసతీష్ తెలిపారు. మంగళవారం నాడు మోత్కూర్ గ్రామములో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొత్తపేటఆనంద్‌ను తన ఇంటిలో కలిసి సన్మానించారు. ఈ సందర్భముగ మాట్లాడుతూ గ్రామం అభివద్ది చెందాలంటే సర్పంచ్ ప్రముఖ పాత్ర వహించాల్సి ఉంటుందని యువకులకు ప్రత్యేకమైన అవసరాలను తీర్చేవిధంగా ముందుకు అడుగువేయాలని కోరారు. మోత్కూర్ గ్రామంలో నీటి సమస్య ఇతర సమస్యలేమి ఉన్న కూడా సర్పంచ్ ముందుండి అందరికి న్యాయం జరిగే విధంగా పనిచేమాలని విన్నవించారు. దేశానికి మేము సేవ చేస్తున్నాము ఆ భాగ్యం మాకు దొరికింది గ్రామానికి సేవ చేసే అదష్టం మీకు దక్కింది కాబట్టి మీ సేవలు గ్రామానికి ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్య క్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు కొత్తపేట రాఘవేందర్, ఎస్సీ కాలని యువకులు రమేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఆర్మిసతీష్

## మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..

**-కుదురుమళ్ళ సర్పంచ్ లాలప్ప**

**దుద్యాల్, జనవరి 6, ప్రభాతవార్త :** మహిళ సంఘాల ద్వారా మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని కుదురుమల్ల గ్రామ సర్పంచ్ లాలప్ప పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో గ్రామ మహిళ సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలనే ఉద్యేశ్యంతో పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు బస్సులు అందిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో కూడ మహిళలు ఇలాంటి అవకాశాల వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతిరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, నాయకులు రఘుపతి, యాదవ రెడ్డి, జనార్దన్ గౌడ్, రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మహిళ సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్



పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్

## ఎన్నికల్లో గెలుపుకోసం పని చేయాలి

**మేడ్చల్, జనవరి 6. ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని శుక్రవారం ఎల్లంపేటలోని సోని ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు విగ్నేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, పేదల సంక్షేమం కోసం పని చేస్తూ, ప్రజా సమస్యలను నిరంతరం పరిష్కరిస్తున్నదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పుడి నుండే సమాయత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు రాహుల్ యాదవ్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాబునాయక్‌కు శుభాకాంక్షలు వెల్లువ

**మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా ఆర్ బాబునాయక్**



బాబు నాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, జనవరి 6, ప్రభాతవార్త :** ఫరూక్ నగర్ మండలం సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా వెలిజర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ ఎన్నికయ్యారు. ఫరూక్ నగర్ మండల సర్పంచ్ల సంఘం ఎన్నిక సందర్భంగా బాబు నాయక్ కు ఈ అవకాశం దక్కింది. మండలంలో అత్యధిక మెజార్టీ సాధించిన సర్పంచులలో ఆయన ఉన్నారు. మంగళవారం నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా సర్పంచ్ బాబు నాయక్ కు ఈ అవకాశం దక్కింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు బాబు నాయక్ ను సన్మానించారు. బాబు నాయక్ మరింత రాజకీయంగా రాణించాలని గొప్ప పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం గ్రామస్తులు అదే విధంగా ఫరూఖ్ నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన ర్యాకల శ్రీనివాస్, ఫరూఖ్ నగర్ మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ లను ఫరూఖ్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో వెల్జర్ల గ్రామ కాంగ్రెస్ నేతలు జాంగారి జంగయ్య, జాంగారి రవి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బాధేపల్లి సిద్దార్థ, మార్కెట్ కమిటీ డైరక్టర్ జానం పేట సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు. అన్నప్రసాద వితరణ



అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్ రెడ్డి

**నందిగామ, జనవరి 6, ప్రభాతవార్త :** అందరికీ మంచి జరగాలి అందులో నేనుండాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ 3చర్లపల్లి ప్రతాపరెడ్డి అయ్యప్పను వేడుకున్నారు . మంగళవారం నందిగామ మండలం అయ్యప్ప దేవాలయంలో హరిహర పుత్రుడు అయ్యప్పకు పూజలు చేస్తూ అన్నదాన వితరణ చేశారు. గురుస్వామి గిరీష్ నాయర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మామిడి షాప్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నేతలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 11 వరకు నీటి సరఫరా బంద్

**వికారాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** బుధవారం నుంచి 11వ తేదీ వరకు మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరిదేవిపల్లి వద్ద వాల్వ్ మరమ్మత్తుల నిర్వహణ కారణంగా ముడి నీరు రానందున వికారాబాద్, తాండూర్, పరిగి నియోజకవర్గ పరిధిలో ఉన్నా మున్సిపాలిటీ, ఇతర గ్రామాలకు నీటి సరఫరా చేయలేకపోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అంతరాయాన్ని మన్నించి సహకరించాలని ఆయన కోరారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**షాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రుద్రారం గ్రామస్తులు మంగళవారం షాబాద్ తహసీల్దార్ అన్వర్, చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. రుద్రారం గ్రామ సరిసర ప్రాంతాల్లో ఎర్రమట్టి, మోరం కొందరు వ్యక్తులు అమ్ముకొని డబ్బులు దండుకుంటున్నారు. అధికారులు స్పందించి అక్రమ లాగా మట్టిని అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బండ అజయ్కుమార్, దయాకర్, మాణిక్యం, రవి, భరత్, ప్రశాంత్ ఉన్నారు.



తహసీల్దార్ అన్వర్ కు వినతి పత్రం అందజేస్తున్న రుద్రారం గ్రామస్తులు

## వంద శాతం ఇంటి పన్ను వసూళ్లు చేయాలి

**-డిపిఓ డాక్టర్ జయసుధ**

**ధారూరు, జనవరి 6, ప్రభాతవార్త :** గ్రామాల్లో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని వికారాబాద్ జిల్లా పంచాయతీ అధికారిని డాక్టర్ జయసుధ అన్నారు. మంగళవారం ధారూర్ మండల పరిధిలోని అల్లిపూర్, ధారూర్ స్టేషన్ గ్రామాల సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులు, పారిశుధ్య పనుల పరిశీలించారు. నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. డిపిఓ మాట్లాడుతూ, రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌టుడేట్‌లో ఉంచాలన్నారు. ఇంటి పన్ను వసూలు ఉన్న మాత్రం ఎలాంటి జాప్యం చేయరాదని అలా చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు డిపిఓ డాక్టర్ జయసుధ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నర్సింలు, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్, ఆడిటర్ సుర రవీందర్, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న డిపిఒ జయసుధ

## అభివృద్ధి పనులకు నేడు ఎమ్మెల్యే శంకుస్థాపన

**ఆమనగల్లు, జనవరి 6, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రెండు కోట్లతో నిర్మించే మున్సిపాలిటీ నూతన భవనం తో పాటు 14 వార్డులలో రూ.2.10 కోట్లతో చేపట్టే అండర్ డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించనున్నారు. కాగా మున్సిపాలిటీ కార్యాలయ భవనం ఇరుకుగా ఉన్నందున హైదరాబాద్ శ్రీశైలం రహదారి శిరిడి సాయిబాబా ఆలయం సమీపంలో రెండు కోట్లతో నూతన భవనం నిర్మిస్తున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే చంద్రయానపల్లి, విద్యానగర్ చర్చి, శుభం కన్వెన్షన్ హాల్ దగ్గర శంకుస్థాపన చేయనున్నారు.

### అనారోగ్యంతో అల్లాడుతున్న యాదమ్మకు
## ఆర్థిక సాయం చేసిన గ్రామ సర్పంచ్

**మాడ్గుల, జనవరి 6,ప్రభాత వార్త:** ఆర్కపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల మైసయ్య సతీమణి యాదమ్మ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. రోజువారీ జీవనం గడవడమే కష్టంగా మారిన పరిస్థితుల్లో, వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న బాధిత కుటుంబం ఆవేదన హృదయ విదారకంగా మారింది. ఈ



దుస్థితి 6వ వార్డు మెంబర్ సీత రాధమ్మప్రశాంత్ ద్వారా గ్రామ సర్పంచ్ కళ్ళు భాగ్యలక్ష్మి ్మ తిరుపతి రెడ్డి దృష్టికి వచ్చింది. విషయం తెలిసిన వెంటనే స్పందించిన సర్పంచ్ ఆలస్యం చేయకుండా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. యాదమ్మ ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకొని, వారి బాధను గమనించి, వైద్య ఖర్చులకు తోడ్పాటుగా రూ. 5వేలు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యలక్ష్మి ్మ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరు బాధలో ఉన్నా అది మన అందరి బాధే. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే ప్రజాప్రతినిధుల నిజమైన బాధ్యత అని పేర్కొన్నారు. యాదమ్మ త్వరగా కోలుకొని సాధారణ జీవితం గడపాలని మనస్పూర్తిగా ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోలు రవీందర్, మొగిల్లా వెంకటయ్య, కర్ణాటక కృష్ణయ్య, ఏర్పుల జంగయ్య తదితర గ్రామ పెద్దలు పాల్గొని బాధిత కుటుం బానికి ధైర్యం చెప్పారు. వారి కళ్లల్లో ఆశ కనిపించడంతో గ్రామస్తులు భావోద్వేగానికి లోనయ్యారు. గ్రామ సర్పంచ్ చూపిన మానవీయతపై ఆర్కపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి నాయకత్వం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మెలగాలి

**జిల్లేడు చౌదరి గూడెం, జనవరి 6, ప్రభాతవార్త :** శివ మాల గావించిన స్వాములు భక్తిశ్రద్ధలతో మెలగాలని గురు స్వామీ పెద్ద బుచ్చయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ నీలకంఠస్వామి దేవాలయంలో శివభక్తులకు మాలా ధారణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివమాల ధరించిన స్వాములు 41 రోజులు దీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు శివనామ మంత్రోచ్చారణ కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. శివ స్వాములు ప్రతిరోజు స్వామివారి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు రామకృష్ణ నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శివమాల ధరించిన శివ స్వాములు

## నర్సరీ పనులు వేగవంతం చేయాలి

**జిల్లేడు చౌదరి గూడెం, జనవరి 6, ప్రభాతవార్త :** జిల్లేడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ నర్సరీ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లేడు చౌదరి గూడెం మండలంలోని పీర్జాపూర్ గ్రామంలో నర్సరీ పనులను ఆయన పరిశీలించారు. నర్సరీలో ఇప్పటికే సేకరించిన ఆయన పరిశీలించారు. ప్రభుత్వానిబంధనల ప్రకారం మట్టి నమూనాలను సేకరించాలని ఆయన సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, టెక్నికల్ అసిస్టెంట్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నర్సరీలో మట్టిని పరిశీలిస్తున్న ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్

### స్టాండింగ్ కౌన్సిల్ ఫర్ సెంట్రల్ బార్ కన్వీనర్‌గా న్యాయవాది బస్వరాజు

**కొడంగల్, జనవరి 6,ప్రభాతవార్త:** స్టాండింగ్ కౌన్సిల్ ఫర్ సెంట్రల్ బారన అసోసియేషన్ కన్వీనర్‌గా సీనియర్ న్యాయవాది బస్వరాజు ఎన్నికైయ్యారు. ఆ సంద ర్భంగా మంగళవారం తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వికారాబాద్‌జిల్లా తపస్ గౌరవ అధ్యక్షులు బాకారం మల్లయ్య మాట్లాడుతూ వ్యక్తిగత క్రమశిక్షణ, వృత్తి పట్ల అంకితభావంతో పార్టీపైన గౌరవం, నిరంతరం సంఘం నిర్మాణంలో అందరితో సత్ సంబంధాలు కలిగి దేశభక్తి భావంతో పనిచేయడం వల్ల ఈ గౌరవం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బొంరాస్‌పేట్, కొడంగల్ మండలాల తపస్ అధ్యక్షులు బాకారం చంద్రశేఖర్, పృథ్వీసింగ్, తపస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.నారాయణ, మురళీ నామాజీ, జగన్ తదితరులున్నారు.



నూతనంగా ఎన్నికైన కన్వీనర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## జాతీయ విత్తన విద్యుత్తు సవరణ బిల్లును రద్దు చేయాలి



కొడంగల్‌లో కరపత్రాన్ని విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

**కొడంగల్, జనవరి 6,ప్రభాతవార్త:** లేబర్ కోడ్స్ విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన విద్యుత్తు సవరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని సిఐటియు జిల్లా ఆధికారి బుస్స చంద్రయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం కొడంగల్‌లో సిఐటియు, వ్యవ సాయ, కార్మక సంఘం, రైతు సంఘం నాయకులతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతు వ్యవసాయ కూలీలు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలని, ఇందుకుగాను ఈనెల 7 వరకు గ్రామాల్లో ప్రచారం, జనవరి 8 నుంచడి 18 వరకు జాతాలు, 19న జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు, సభలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాజేందర్, శివకుమార్, గణేష్‌నాయక్, రవీందర్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్న ప్రసాద వితరణ



శివుడికి పూజలు చేస్తున్న స్వాములు,పవన్ కుమార్‌రెడ్డి

**కేశంపేట, జనవరి 6,ప్రభాతవార్త:** శివదీక్ష తీసుకొని మాలాధారణ చేసిన శివ స్వాములకు మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో అన్న వితరణ ప్రసాద కార్యక్రమాన్ని కేశంపేట గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శివ భక్తులకు సేవ చేయడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఆ శివుడి కృప సమస్త గ్రామ ప్రజల అందరిపై ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు పాండు స్వామి, మహేష్ స్వామి, రమణ స్వామి, శివ స్వామి, సురేష్ స్వామి, శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రశ్నించడం నేర్చుకోవాలి

### చిల్కూర్ గురుకుల పాఠశాలలో జన విజ్ఞాన ఐక్యవేదిక
### ప్రొ.రామచెంద్రయ, ఎన్.ఐ.టి. వరంగల్

**మొయినాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** మొయినాబాద్ మున్సిపలిటిలోని చిల్కూర్ గురుకుల పాఠశాలలో జన విజ్ఞాన ఐక్యవేదిక అవగాహన సదస్సు కార్యాక్రమం ఏర్పాటుచేశారు, ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రొఫెసర్ రాంచెంద్రయ్య ఎన్.ఐ.టి.వరంగల్ మాజి జనవిజ్ఞాన ఐక్యవేదిక మాజి అధ్యక్షులు హజరయ్యారు, ఈ సందర్బంగా వారు విద్యార్థులను ఉద్దేశించి అనేక అంశాల పై అవగాహన కల్పించారు, మన తల్లి, దండ్రులు చేసిన తప్పులు మనం చేయకూడదని ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని, ఏ రంగంలో ఉన్నా, ఏ స్దాయిలో ఉన్న ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలన్నారు, మన పెద్దలు తమ పిల్లలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కొన్నిటిని దాటవేస్తారు, చేప్పలేక అలా అడగొద్దు కళ్ళు పోతాయి, చెంపలేసుకో లాంటివి నేర్పిస్తారు, అలాంటి విషయంలో పెద్దలమాటలు కాకుండా ప్రతిది చిన్నతనం నుండి విశ్లేషించాలి, అధ్యాయనం చేయాలి ఇతరులకు చెప్పాలి, అంతే కాని ప్రతిది గుడ్డిగా నమ్మకూడదని, విద్యార్థులకు ముడనమ్మకాలను అస్సలు



నమ్మవద్దని తెలిపారు, విద్యార్థులకు మహా విస్పోటం, విశ్వం, పుట్టుక, విస్తరణ, నక్షత్రాలు, గెలాక్సీలు వంటి ఆసక్తికర విషయాలు కులంకుషంగా వివరించారు, ఈ కార్యాక్రమంలో జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు రాష్ట్ర కమిటి సభ్యులు, డి.సత్యం, కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శౌరి, చిల్కూర్ గురుకుల పేరెంట్స్ కమిటి చైర్మెన్ బేగరి రాజు, అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ చేయట్లేదని అర్ధ నగ్న ప్రదర్శన

**చౌడపూర్, జనవరి 6 ,ప్రభాతవార్త :** మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయం ఎదుట సత్యం అనే వ్యక్తి విరాసతు ద్వారా రిజిస్ట్రేషన్ చేయట్లేదని అర్దనగ్నంగా హల్చల్ చేశాడు. మంగళవారం నాడు ,తన తండ్రి హన్మయ్య నుండి వస్తున్న భూమిని విరాసత్‌కు దరఖాస్తు చేసుకున్నానని, విరాసత్ ఫైల్‌ను ముందుకు పంపించడం లేదంటూ అర్ధనగ్నంగా కార్యాలయం ముందు నిరసనకు దిగాడు.. మండల తహసిల్దార్ వివరణ ప్రకారం భూమి వివాదంలో ఉన్నందున విరాసత్ చేయడం సాధ్యం కాదని, సత్యం తండ్రి హనుమయ్యకు ముగ్గురు భార్యలు ఉన్నందున ఈ భూమి విరాసతు చేయడానికి వీలులేదని తెలిపారు. తండ్రి చనిపోయిన తర్వాత రెండో భార్య ఈశ్వరమ్మ కొడుకు అయిన సత్యంకు ఎమ్మార్వో వెంకటేశ్వర్లు నచ్చచెప్పారు .



తహసీల్దార్ కార్యాలయం ముందు అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న సత్యం

# ప్లాంట్ ఆటోమేషన్, భద్రతా ప్రమాణాలపై ప్రత్యక్ష అవగాహన

### రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంటును సందర్శించిన అనురాగ్ యూనివర్శిటీ ఇంజనీరింగ్ విద్యార్థులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 6, ప్రభాత వార్త:** రెడీమిక్స్ కాంక్రీట్ తయారీ విధానం, బ్యాచింగ్ ప్రక్రియ నిర్వహణ పద్ధతులు విద్యార్థులు పరిశ్రమల సందర్శన ద్వారా అవగతం అవుతుందని సివిల్ ఇంజినీరింగ్ డీన్ వి. విజయ్‌కుమార్ అన్నారు. పోచారం డివిజన్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీ ఇంజినీరింగ్ విభాగం, ఐఎస్‌టిఇ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో సెకండియర్ బిటెక్ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు మంగళవారం పరిశ్రమ సందర్శన చేశారు. అన్నోజిగూడలోని కెఎస్‌ఆర్ సిమెక్స్ రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంటును సందర్శించారు. పరిశ్రమ సందర్శన ద్వారా కాంక్రీట్ టెక్నాలజీ సబ్జెక్టులో భాగంగా విద్యార్థులు రెడీమిక్స్ కాంక్రీట్ తయారీ విధానం, బ్యాచింగ్ ప్రక్రియ, నాణ్యత నియంత్రణ పద్ధతులు, ప్లాంట్ ఆటోమేషన్, భద్రతా ప్రమాణాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంతాలను ప్రాయోగికంగా చూడగలిగినందున విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధ్యాపకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు వి. నవీన్, జి. సైలూ, కె. హజరత్, పల్లవి, బద్రీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అనురాగ్ యూనివర్శిటీ ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశ్రమల సందర్శనలో భాగంగా అన్నోజిగూడలోని కెఎస్‌ఆర్ సిమెక్స్ రెడీమిక్స్ ప్లాంటును సందర్శించిన దృశ్యం

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**కేశంపేట, జనవరి 6, ప్రభాతవార్త :** అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సిఐ నరహరి తెలిపారు. సిఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి 11:50 నిమిషాల సమయంలో మండల పరిధిలోని మంగళ గూడ గ్రామ పరిధిలో గస్తీ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి గిలీ 07 గే నీ 2631 నెంబర్ గల భారత్ బెంజ్ టిప్పర్ మట్టితో అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీస్ సిబ్బంది గుర్తించారు. వాహనానికి సంబంధించిన వివ రాలు, అనుమతి పత్రాలకు సంబంధించి వివరాలు తెలుసుకోగా సిద్దాపూర్ గ్రామం నుండి మంగళ గూడ గ్రామం వైపు వెళ్తుండగా పోలీసులు అడ్డగించి తనిఖీ చేయగా డ్రైవర్ వద్ద చెల్లుబాటు అయ్యే ఎటువంటి అనుమతి పత్రాలు చూపలేదు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్ గోవింద్ కుమార్ సాహెబ్, టిప్పర్ యజమాని శ్రీనివాసులు పై కేసు నమోదు చేసినట్లు సీఐ నరహరి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని, ఇసుకను గాని తవ్వి ఇతర ప్రాంతాలకు తరలించినట్లు తమ దృష్టికి వస్తే వారిపై కేసులు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.



పోలీసులు పట్టుకున్న టిప్పర్

# ఉపాధ్యాయులను సన్మానించిన ప్రజా ప్రతినిధులు



టీచర్స్

**కొందుర్గు, జనవరి 6, ప్రభాతవార్త :** మండలంలోని వెంకిర్యాల గ్రామ సర్పంచ్ యాదమ్మ జంగయ్య, డిప్యూటీ సర్పంచ్ రమేష్ నాయక్‌లతోపాటు పాలకవర్గ సభ్యులను పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మమ్మని , యాదయ్యని, నరేష్ సువర్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజాప్రతినిధులు పాఠశాల అభ్యున్నతి కోసం సహకరించాలని కోరారు. విద్యార్థులకు మంచి చదువు అందించేందుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, యాదమ్మ, అరుణ, చందర్ నాయక్, గ్రామ కార్యదర్శి వెంకటయ్య, అగ్రికల్చర్ అధికారి రజిత, దేవాలయ కమిటీ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ ,మాజీ సర్పంచ్ గోవిందు, చందు దేవనాయక్ మారుతి శ్రీనివాస్ , నర్సింహ వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల ప్రగతికి సహకారం అందిస్తా

### ఫరూఖ్‌నగర్ మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా ర్యాకల శ్రీనివాస్
### మండల సర్పంచ్‌ల సమాఖ్య సమావేశంలో కమిటీ ఎన్నిక

**షాద్‌నగర్, జనవరి 6, ప్రభాతవార్త :** మండల సర్పంచులకు అన్ని విషయాలలో అండగా ఉండి గ్రామాల ప్రగతికి తన వంతు సహకారం అందిస్తానని ఫరూఖ్ నగర్ మండల సర్పంచ్ ల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ర్యాకల శ్రీనివాస్ అన్నారు. ఫరూఖ్ నగర్ మండల సర్పంచ్ ల సమావేశం మంగళ వారం మండల కేంద్రంలో జరిగింది కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా చించెడ్ సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్ ఎన్నిక ప్రధాన కార్య దర్శిగా మధుర పూర్ గ్రామ సర్పంచ్ ఎల్ శివరెడ్డి ఉపాధ్యక్షులుగా ఆర్ బాబు నాయక్, శమిమ్ భేగం, కార్య నిర్వాహక కార్య దర్శులుగా ముడవత్ శ్రీను నాయక్, ఎంసి ప్రవీణ్ కుమార్ కార్యదర్శులుగా రాజ గోపాల్ రెడ్డి, రాజు నాయక్ సహాయ కార్యదర్శులుగా ఆర్ మల్లేష్ గౌడ్, చక్కటి శివ కుమార్ యాదవ్ ప్రచార కార్యదర్శులుగా శకుంతల ఆనంద్, వి జంగయ్య, కోశాధికారి గా భవాని సుజాత మల్లేష్ ఎన్నిక అయ్యారుఈ కార్యక్రమంలో సర్పంచులు గోటిక గోపాల్ రెడ్డి, ఎంసి ప్రవీణ్ కుమార్, వెల్ జర్ల ఆర్ బాబు నాయక్, రవీందర్ రెడ్డి, నర్సమ్మ నర్సింహులు, లావణ్య రామకృష్ణ, రాజు నాయక్, మల్లేష్ గౌడ్, కుమ్మరి జ్యోతి శ్రీనివాస్, నవ కిరాని, బుడ్డ నర్సింహులు, జ్యోతిర్మయ్ అంజి అనురాధ సురేష్ గౌడ్, భూపాల్ యాదవ్, భవాని సుజాత మల్లేష్, నత్తి శివ రాములు, తేజ్య నాయక్, రమేష్ నాయక్, యాదగిరి, రాజగోపాల్ రెడ్డి, శివ కుమార్, శమిమ్ భేగాం, జంగయ్య, శకుంతల ఆనంద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నేతలు బాధేపల్లి సిద్దార్థ, తుపాకుల శేఖర్, శ్రీను నాయక్, రాయ్ కల్ శ్రీనివాస్, జాంగారి రవి, బుడ్డ నర్సింహులు, జాంగారి జంగయ్య, హైదర్ ఘోరీ, తదితరులు పాల్గొన్నారు.



ర్యాకల శ్రీనివాస్



ర్యాకల శ్రీనివాసును సన్మానిస్తున్న దృశ్యం

# గుండ్లపోచంపల్లిలో విద్యుత్ శాఖ అధికారుల బస్తీ బాట

**మేడ్చల్, జనవరి 6. ప్రభాతవార్త :** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్లపోచంపల్లి డివిజన్‌లో విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనగర్ కాలనీ, మహాంకాళీ నగర్ కాలనీలో పర్యటించి అక్కడ పోల్ షిఫ్టింగ్, నూతన స్థంబాలు, వైరు, కేబుల్ ఏర్పాటుపై నివేదిక తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటి గుండ్లపోచంపల్లి ఏఈ విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లిలోని లక్ష్మీ నగర్ కాలనీలో పర్యటించిన విద్యుత్ శాఖ అధికారులు




సిఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న తిరుపతిరెడ్డి

## సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్, జనవరి 6,ప్రభాతవార్త:** సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అనారోగ్య బాధితులకు ఆరోగ్యశ్రీతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు నివారించే దిశగా సిఎం సహాయ నిధి ద్వారా చెక్కులను అందజేస్తున్నామని వెల్లడించారు. నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్, దుద్యాల, దౌల్తాబాద్, కోస్గీ, గుండుమాల్, కొత్తపల్లి, మద్దూర్ తదితర 8 మండలాలకు చెందిన 365 మంది లబ్దిదారులకు రూ.2కోట్ల మేర సిఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, టిపిసిసి ప్రతినిధి ఎండి. యుసుఫ్, మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, నర్సిములుగౌడ్, బోడి వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కృష్ణంరాజు ,వీరణ్ణ, సర్పంచ్‌లు కన్నం రాధశ్రీనివాస్‌రెడ్డి, కే.శ్రీనివాస్, ఎల్లప్ప, రాజు ,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, తార్యానాయక్ ,కొడంగల్, నయ్యూం, ఆసీఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న సర్పంచ్ భాస్కర్

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

### నిర్ధవెల్లి గ్రామ సర్పంచ్ చేదురువల్లి భాస్కర్

**గౌడ్‌కేశంపేట, జనవరి 6, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా నిలుస్తోందని నిర్ధావెల్లి గ్రామ సర్పంచ్ చేదురువల్లి భాస్కర్ గౌడ్ అన్నారు. మంగళవారం గ్రామానికి చెందిన మూడవత్ బిక్యాకు రూ.29,500లు, బడ్క శిరీషకు రూ.11,000లు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద ప్రజలకు ఆరోగ్యశ్రీతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, చెక్కులు వచ్చేందుకు కృషిచేసిన సర్పంచ్ భాస్కర్ తోడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సఫూరా ఆమేర్, వార్డు సభ్యులు చంద్రయ్య, రమేష్, రిజ్వానాబేగం, మోహిజ్, వెంకటమ్మ, మల్లయ్య, నాయకులు వెంకట్ రెడ్డి, జంగయ్య, శ్రీశైలం, ఖాజాపాషా, బడ్క మల్లయ్య, ముత్యాలు, బద్రుద్దీన్, విరస్వామి, మల్లయ్య, రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్ గోపాల్ ,కుమార్‌లను అభినందిస్తున్న కమీషనర్ అవినాష్ మహంతి

## కానిస్టేబుళ్లకు ఉత్తమ సేవా పురస్కారాలు

**కొత్తూరు, జనవరి 6, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. మంగళవారం మల్కాజ్‌గిరిలోని తన కార్యాలయంలో కొత్తూరు మండలం, కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కుమార్‌లకు కమీషనర్ అవినాష్ మహంతి చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారంగా క్యాష్ రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అవినాష్ మహంతి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో పోలీసులు చూపిన నిబద్ధత, బాధ్యతాయుత సేవలు అభినందనీయమని తెలిపారు. కొత్తసంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి ఇలాంటి మరిన్ని పురస్కారాలు అందుకోవాలని సూచించారు. ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కుమార్‌లను ఇన్స్పెక్టర్ నరసయ్య ప్రత్యేకంగా అభినందించి, వారి సేవలు ఇతర పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమం పోలీసు విభాగంలో ఉత్సాహాన్ని పెంచిందని అధికారులు పేర్కొన్నారు.

## పేదల ఆరోగ్యానికి సిఎం పెద్దపీట

**దౌల్తాబాద్, జనవరి 6,ప్రభాతవార్త:** పేదల ఆరోగ్యానికి సిఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నరని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారంరోజు దౌల్తాబాద్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సుమారు 50 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ...ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నప్పుడు వారికి అయ్యే ఖర్చును సీఎం సహాయ నిధి ద్వారా అందిచడం పేదల పాలిట వరం లాంటిది అని అన్నారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్న నిరుపేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగం వీరన్న, మండల నాయకులు సత్యపాల్, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు బి.వెంకట్ రాములు, శరణయ్య పాల్గొన్నారు.




సిఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతిరెడ్డి

## పట్టాకలిగిన ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**షాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** పట్టాకలిగిన ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి విజయచంద్ర అన్నారు. మంగళవారం షాబాద్లో ఈ రైతు రిజిస్ట్రేషన్ నమోదు ద్వారా రైతులకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టాకలిగిన ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దీనిద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వ్యవసాయ పథకాల లబ్ది సులభంగా పొందవచ్చునన్నారు. రైతులకు పీఎం కిసాన్ పథకం ఖిసహాయా వింఖిణ సాఫ్టేవ్ర్ ఐడీ తప్పనిసరి అని, పనలేమా, సబిడిలు, రుణాలు మరుయు ఇతర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అందుతాయన్నారు. రైతులు వీలైనంత త్వరగా మీ సమీప మీసేవ కేంద్రాల్లో లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సం ప్రదించి రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి, జిల్లా సహాయకార్యదరి సత్యనారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.